దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, మే 9 : ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం రూపొందించిన టీఎస్ విద్యాధన్ స్కాలర్‌షిప్-2024కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని విద్యాధన్ నిర్వాహకుడు కౌడాల ధనుంజయ్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీలో 90శాతానికి పైగా మార్కులు పొందిన విద్యార్థులు ఉపకారవేతనం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్, డిప్లొమా విద్యార్థులు కూడా అవకాశాన్ని వినియోగించుకోవచ్చని, జూన్ 15లోగా www.vidyadhan.org లేదా విద్యాధన్ హెల్ప్‌డెస్క్ నంబరు9663517131 లో సంప్రదించాలని గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రశాంతంగా ఎప్‌సెట్

తిమ్మాపూర్, మే9: జిల్లా వ్యాప్తంగా ఎప్‌సెట్ (ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశానికి) పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో వివిధ కళాశాలల్లో తొమ్మిది సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉదయం 2449 మంది విద్యార్థులకు గానూ 2393 మంది పరీక్ష రాశారు. అలాగే రెండో సెషన్ మధ్యాహ్నం 2450 మందికి గానూ 2395 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను అధికారులు పర్యవేక్షించారు.

భారీ కొండ చిలువల కలకలం

శంకరపట్నం, మే 9: కాచాపూర్ గ్రామ శివారులోని పొలంలో రెండు భారీ కొండచిలువలు ప్రత్యక్షం కావడం కలకలం రేపింది. కుమ్మరికుంటలో ఓ రైతు వరిని హార్వెస్టర్‌తో కోయిస్తున్నాడు. వడ్లను ట్రాక్టర్‌లో తరలిస్తుండగా, దాని టైర్ల కింద ఒకటి తర్వాత ఒకటి రెండు కొండ చిలువలు పడి చనిపోయాయి. వాటిని చూసిన రైతులు, కూలీలు భయాందోళనకు గురయ్యారు. కొండ చిలువల పొడవు దాదాపు 12 అడుగుల వరకు ఉన్నదని రైతులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, **Radhika Chandrayya Gundla, W/o Satheesh Ganagoni,** R/o. 3-13, Singaram, Koratlapet, Rajanna siricilla, Telangana-505305, have changed my name to **Sanjana Ganagoni,** vide affidavit date. 21.03.2024, for all purposes in future.

NTK-311458

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

నమస్తే తెలంగాణ

4 లైన్స్ ప్రకటన 200/-

అదనపు లైన్ 50/-

3+1 ఫ్రీ

GST 5% వర్తించును

Cell: 91827 77571

91827 77194

తిమ్మాపూర్: నుస్తులాపూర్ నుంచి కరీంనగర్ తరలుతున్న మహిళలు, నాయకులు

కరీంనగర్ రూరల్: నగునూర్ నుంచి కేసీఆర్ రోడ్ షోకు వెళ్తున్న నాయకులు, గ్రామస్తులు

రోడ్‌షోలో పాటలు పాడుతున్న కళాకారులు

బీఆర్ఎస్.. జోష్

- అధినేత రాకతో శ్రేణుల్లో నూతనోత్సాహం
- కేసీఆర్‌కు ఘనస్వాగతం పలికిన గులాబీ దళం
- వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం
- కిక్కిరిసిన తెలంగాణచౌక్

తెలంగాణ చౌక్‌లో నిర్వహించిన రోడ్‌షోకు తరలివచ్చిన జనం



రోడ్‌షోకు తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

కరీంనగర్, మే 9(నమస్తే తెలంగాణ)/ కార్పొరేషన్/రాంనగర్/తెలంగాణ చౌక్/ విద్యానగర్/కమాన్‌చౌరస్తా/కరీంనగర్ రూరల్/కలెక్టరేట్/కొత్తపల్లి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాకతో పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ వచ్చింది. గురువారం కరీంనగర్‌కు వచ్చిన అధినేతకు గులాబీ దళం ఘనస్వాగతం పలికింది. అధినేతకు బ్రహ్మరథం పట్టడం.. ఇదే సమయంలో కేసీఆర్ సుదీర్ఘ ప్రసంగం చేయడం.. అందులోనూ సర్వే రిపోర్టును వివరిస్తూ వినోద్‌కుమార్ విజయం ఖరారైందని చెప్పడం వంటివి పార్టీ శ్రేణుల్లో కొత్తజోష్‌ను నింపాయి. దీంతోపాటు.. కాంగ్రెస్, బీజేపీ గురించి వివరించిన తీరు.. ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకుడిని ఆలోచింపజేసేలా ఉంది. కేసీఆర్ రోడ్‌షో.. తమకు మరింత బలాన్ని ఇవ్వడమే కాకుండా.. బీఆర్ఎస్ వైపు ప్రజలు ఓటువేసేలా ఉందని నాయకులు చర్చించుకుంటున్నారు.

పర్యటన సాగింది ఇలా..

నగరంలోని ఎన్టీఆర్ చౌక్ నుంచి బైపాస్ మీదుగా రాంనగర్ ప్రాంతానికి సాయంత్రం 7.30 గంటలకు కేసీఆర్ చేరుకున్నారు. అక్కడ మహిళలు మంగళ హారతులు, చప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. అనంతరం రాంనగర్ నుంచి తెలంగాణ చౌక్ వరకు ఒగ్గు డోలు కళాకారుల ప్రదర్శన, మహిళల కోలాటాలు, డప్పుల చప్పుళ్ల మధ్య రోడ్‌షో ముందుకు సాగింది. ఇక్కడ బీఆర్ఎస్ పాటలకు మహిళలు నృత్యాలతో హోరెత్తించారు. రాంనగర్‌కు కేసీఆర్ చేరుకోగానే యువత పెద్ద ఎత్తున్న నినాదాలతో హోరెత్తించారు. పటాకులు కాల్చారు. యువకులు రోడ్డుకు ఇరువైపులా బీఆర్ఎస్ భారీ జెండాలతో ముందుకు సాగారు. రాంనగర్ నుంచి మంకమ్మతోట వరకు ప్రజలు కేసీఆర్ రాక కోసం బారులు తీరారు. బండి సంజయ్‌తో కరీంనగర్‌లో పైసా పని జరిగిందా? అని కేసీఆర్ అనగానే లేదంటూ ప్రజలు సమాధానం ఇచ్చారు. బండిసంజయ్ గట్టిగా మాట్లాడితే ఆయన మాట్లాడేది ఏ భాషో మనకే అర్థం కాదని, ఇంకా పార్లమెంట్‌లో ఏం అర్థం అవుతుందని కేసీఆర్ అనగానే ప్రజల్లో నవ్వులు విరిచాయి. ఈ ఎన్నికల్లో ఇప్పటికే వినోద్‌కుమార్ 8 శాతం ఓట్లతో ముందంజలో ఉన్నారని చెప్పగానే ప్రజల నుంచి అనుహ్య స్పందన వచ్చింది. కాగా, కేసీఆర్ రాక సందర్భంగా నగర వీధులన్నీ గులాబీ మయమయ్యాయి. రోడ్‌షోలో ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ వై సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణీ హరిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వొడితల సతీశ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, గెల్లు శ్రీనివాస్, చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

దారులన్నీ నగరం వైపే..

తిమ్మాపూర్/ కరీంనగర్ రూరల్, మే 9: తిమ్మాపూర్ మండలం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు కేసీఆర్ రోడ్‌షోకు వాహనాల్లో తరలివెళ్లారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, నాయకులు దుండ్ర రాజయ్య, పాశం అశోక్ రెడ్డి, పొన్నం అనిల్, పలు గ్రామాల నాయకులు ఉన్నారు. కరీంనగర్ మండలంలోని నగునూర్, చామనపల్లి, చెర్లభూత్కూర్, జూబ్లీనగర్, దుర్శేడ్, మొగ్దుంపూర్, ఫకీర్‌పేట, బహుద్దర్‌ఖాన్‌పేట, దుబ్బపల్లి, బొమ్మకల్, గోపాల్‌పూర్, చేగుర్తి, నల్లగుంటపల్లి, తాహెర్ కొండాపూర్, ఎలభోతారం నుంచి ఆయా గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామస్తులు బస్సులు, ఇతర వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా 'జై కేసీఆర్, జైజై బీఆర్ఎస్' నినాదాలతో హోరెత్తించారు.

భవనం పైకి ఎక్కి రోడ్‌షోలో కేసీఆర్ ప్రసంగం వింటున్న ప్రజలు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు నేడే తుది గడువు

- వందశాతం పోలింగ్‌కు యంత్రాంగం చర్యలు

కలెక్టరేట్, మే 9 : లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారంతో ముగియనుంది. ఈ నెల 8వరకే ఎన్నికల సంఘం గడువు విధించగా, చాలా మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకోకపోవడంతో, మరో రెండు రోజుల పాటు పొడిగిస్తూ, ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వందశాతం పోలింగ్ పూర్తి చేసేలా ఎన్నికల యంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటరులో ఇప్పటికే 75 శాతానికి పైగా ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మిగతా వారిని మోటివేట్ చేస్తూ పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేలా ప్రోత్సహిస్తున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న మొత్తం జిల్లాలోని 6843 మంది సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోగా, బుధవారం రాత్రి నాటికి 5,434 మంది పోస్టల్ ఓటింగ్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా 1,409 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా, వారందరితో ఓట్లు వేయించేందుకు జిల్లా అధికారులు కృషి చేస్తున్నారు. కాగా, గురువారం నగరంలోని ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను డీఈవో పమేలా సత్పతి సందర్శించారు. వందశాతం ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం వరకు ఓటింగ్ ప్రక్రియ ముగించాలన్నారు. ఆమె వెంట జడ్పీ సీఈవో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్‌కుమార్, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వెంటవెంటనే ధాన్యం మిల్లులకు తరలించాలి

జూబ్లీనగర్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అధికారులు

- సెంటర్లలో తడిసి పోకుండా చూడాలి
- రైతుల వివరాలు ఆన్‌లైన్ చేయాలి
- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్, మే 9: అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ మండలంలోని జూబ్లీనగర్, చామనపల్లి, చెర్లభూత్కూర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల ఇటీవల కురిసిన వర్షానికి ధాన్యం తడిసిందా, ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్లు కొనుగోలు చేశారు, ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రావాల్సి ఉంది, తదితర వివరాలను కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్రాల్లో వర్షానికి ధాన్యం తడిసిపోకుండా చూడాలని, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలు ఆన్‌లైన్ చేయాలన్నారు. జిల్లాలో 341 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1,16,890 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు సత్వరమే డబ్బులను చెల్లిస్తున్నామని తెలిపారు. ఇంకా దాదాపు 60-70 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. జూబ్లీనగర్, చామనపల్లి, చెర్లభూత్కూర్ సెంటర్లలోని రైతుల సమస్యలు, వరి ధాన్యం తేమ శాతం పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎస్‌వో సురేశ్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజినీకాంత్, జిల్లా సహకార అధికారి రామానుజాచార్య, కరీంనగర్ పీఏసీఎస్ కార్యదర్శి రమేశ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు మునిరెడ్డి, రాజేశం, మల్లేశం, అంజయ్య పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను గెలిపిద్దాం: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

వల్భాపూర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, మే 9: ప్రజల సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపిద్దామని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని వల్భాపూర్, వీణవంక, కొండపాక గ్రామాల్లో ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదని, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలకిషన్‌రావు, నాయకులు పరిపాటి రవీందర్‌రెడ్డి, కామిడి శ్రీనివాస్‌రెడ్డి, కాసర్ల సుధాకర్, వెంకటస్వామి, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలును సందర్శించిన బాలల సంక్షేమ సమితి

రాంనగర్, మే 9: మహిళా జైలులో ఉన్న ఖైదీల పిల్లల సంరక్షణ, విద్యా సౌకర్యాలను పరిశీలించేందుకు గురువారం సీడబ్ల్యూసీ అధికారులు జిల్లా జైలును సందర్శించారు. మహిళా ఖైదీలతో మాట్లాడి, వారికి సంబంధించిన పిల్లలు ఉన్నట్లయితే విద్య, ఆశ్రయం, ఉపకార వేతనాలు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ ధనలక్ష్మి, జైలు అధికారులు రమేశ్, సంగీత, సభ్యులు రేండ్ల కళింగశేఖర్, విజయ్, రాధ, అర్చనా రెడ్డి, జైలర్ బాషబోయిన రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌తోనే కరీంనగర్ అభివృద్ధి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ ఎస్టీ, ఎస్సీ జిల్లా అధ్యక్షుడు కొడుపాక సారంగా

చొప్పదండి, మే 9: రానున్న ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపిస్తేనే కరీంనగర్ అభివృద్ధి చెందుతుందని ఎమ్మార్పీఎస్ ఎస్టీ, ఎస్సీ జిల్లా అధ్యక్షుడు కొడుపాక సారంగా పేర్కొన్నారు. గురువారం చొప్పదండి పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఎస్టీ, ఎస్సీ నియోజకవర్గ ఇన్‌చార్జి లింగంపల్లి హన్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గతంలో ఎంపీగా వినోద్ కుమార్ కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ పథకం కింద భారీగా నిధులు తీసుకువచ్చారని, అలాగే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఎన్నికల్లో మాదిగ ఉపకులాలు వినోద్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరెపల్లి వెంకటేశ్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఈర్ల రమేశ్, జిల్లా కార్యదర్శి జీడి లక్ష్మణ్, నాయకులు వెంకటేశ్, సురేశ్, సంపత్ పాల్గొన్నారు.

'ప్రజావ్యతిరేక బీజేపీని ఓడించండి'

వీణవంక, మే 9: పది సంవత్సరాలుగా అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, పేదల జీవితాన్ని భారం చేసిన నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం సీపీఎం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం అనేక పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిందని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ముకుందరెడ్డి, వర్ణ వెంకట్‌రెడ్డి, నాయకులు మ్యాక వీరయ్య, సాహెబ్ హుస్సేన్, మండల నాయకుడు పిల్లి రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కలెక్టరేట్, మే 9 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ సూచించారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గ సెక్టార్ ఆఫీసర్లు, ఈవీఎంలు డిస్ట్రిబ్యూషన్ చేసే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందికి పలు సూచనలు చేశారు. సెక్టార్ అధికారులు పోలింగ్ రోజున అన్ని ఏర్పాట్లు సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ సజావుగా సాగేలా అందరూ సహకరించాలని తెలిపారు. అనంతరం ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సిబ్బందికి తగిన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి, రామడుగు తహసీల్దార్లు నరేందర్, భాస్కర్ పాల్గొన్నారు.

గంగాధర: ఆచంపల్లిలో ఉపాధి హామీ కూలీలతో కలిసి పని చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



చిగురుమామిడి: నవాబ్ పేట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న డాక్టర్ హర్షిణి

హుజూరాబాద్‌టౌన్: 7వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

చిగురుమామిడి/ గంగాధర/ హుజూరాబాద్ టౌన్/ శంకరపట్నం/ సైదాపూర్, మే 9: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో బీఆర్ఎస్ ప్రచారం జోరందుకున్నది. పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వాడవాడలా కలియ తిరుగుతూ గడపగడపకూ వెళ్లి ఓటు అభ్యర్థిస్తుండగా, ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నది. గురువారం చిగురుమామిడి మండలంలోని నవాబ్ పేట్, ముదిమాణిక్యం గ్రామాల్లో వినోద్ కుమార్ కోడలు డాక్టర్ హర్షిణి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆమె వెంట ఎంపీపీ కొత్త వినీత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మంకు స్వప్న, గ్రామాధ్యక్షుడు బోయిని రమేశ్, పిల్లి వేణు, మాజీ సర్పంచ్ జక్కుల రవి, నాయకులు అనుమాండ్ల సత్యనారాయణ, నారాయణరెడ్డి, మల్లయ్య, మల్లేశం, మహ్మద్ షరీఫ్, జక్కుల బాబు, బోయిని మనోజ్ కుమార్, సది, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. గంగాధర మండలంలోని 33 గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరందుకోగా, ఆచంపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఉపాధి హామీ కూలీలను కలిసి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ ఆకుల శ్రీలతామధుసూదన్, మాజీ సర్పంచుల కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, నాయకులు రామిడి సురేందర్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పుల గంగాధర్, కడపల మల్లేశం తదితరులు ఉన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ ప్రచారం ముమ్మరంగా సాగగా, కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్, పార్టీ మహిళా అధ్యక్షురాలు కే రమాదేవి, ఆయా వార్డుల కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎం కొండల్‌రెడ్డి, మక్కపెల్లి కుమార్‌యాదవ్, కొండ్ర జీవితానరేశ్, మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షుడు ఎండీ ఇసాక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజ్‌కుమార్, 14వ వార్డు అధ్యక్షుడు గంట మధుశేఖర్, 27వ వార్డు అధ్యక్షుడు మూశం మార్కండేయ, 22వ వార్డు అధ్యక్షుడు చందా గాంధీ, 30వ వార్డు అధ్యక్షుడు కేసరి మధుకర్‌రావు, నాయకులు రోషేందర్, కొండ్ర నరేశ్, మోరె మధు, సారయ్య, గంట కొమురయ్య, పూసల శేషాద్రిరెడ్డి, ఎర్ర సంపత్, పీ మల్లారెడ్డి, జీ అనిల్‌కుమార్, చక్రపాణి, టీ తిరుపతి, లింగయ్య పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలోని మక్త, ముత్తారం, కేశవపట్నం, రాజాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచార కరపత్రాలను ఓటర్లకు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు ఉమ్మెంతల సతీశ్‌రెడ్డి, సర్వ తిరుపతి, నల్ల మల్లారెడ్డి, మలహల్‌రావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ మండల కేంద్రంతో పాటు దుద్దనపల్లి, ఎక్లాస్‌పూర్, పెర్కపల్లి, జాగీర్‌పల్లి, రాంచంద్రాపూర్ గ్రామాల్లో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు ప్రచారం నిర్వహించారు. మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి, గంగిపల్లి, కొండపల్కల గ్రామాలతో పాటు కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లిలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు నందగిరి మల్లయ్యాచారి, ఎడుమాల సంపత్, బొల్లం శ్రీనివాస్, కముటం సంపత్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామంచ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు నామాల శ్రీనివాస్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **20-మే-2024**న మ. **12.30**గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx8967	శివరాత్రి మధు	50825	16-జనవరి-24	9.5	9.01
2	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx0201	చింపిరి భాగ్యలక్ష్మి	131910	28-ఫిబ్రవరి-24	35.23	30.65
3	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxx0786	నక్క